జిల్లాలో పోలీస్ అబ్జర్వర్ పరిశీలన

● ఈవీఎం స్ట్రాంగ్ రూమ్స్ సందర్శన

మెదక్ అర్బన్, నవంబర్9: ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లాకు పోలీస్ అబ్జర్వర్‌గా డీఐజీ సంతోశ్‌కుమార్ తుకారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణిప్రియదర్శిని ఆయనకు పుష్పగుచ్చం అందజేసి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్స్‌ని సందర్శించి అక్కడి ఏర్పాటు చేసిన రిజిస్టర్‌ని తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, నర్సాపూర్ సీఐ షేక్‌లాల్‌మదర్ తదితరులు పాల్గొన్నారు.

క్షుణ్ణంగా పరిశీలించాలి

మెదక్ అర్బన్, నవంబర్9: ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటి అనుమానాస్పద అంశం తమ దృష్టికి వచ్చిన క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల పోలీస్ పరిశీలకుడు డీఐజీ సంతోశ్‌కుమార్ తుకారం ఆదేశించారు. గురువారం ఐడీఓసీ మెదక్‌లో ఏర్పాటు చేసిన రెసిడెన్స్ క్వాటర్ సైట్ నంబర్ 4లో మాట్లాడుతూ మెదక్ జిల్లా నియోజకవర్గాల్లో ఎక్కడైనా ఎన్నికల ప్రభావితం అంశం ప్రజల దృష్టికి వస్తే తన మొబైల్ నంబర్ 8125390500కు ఫిర్యాదు చేయవచ్చని, అలాగే పైన తెలిపిన చిరునామాలో ఏదైనా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదు కోసం నేరుగా కలవవచ్చని జిల్లా ప్రజలకు సూచించారు. జిల్లా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ఎన్నికలకు సంబంధించిన ప్రభావిత అంశాలపైనే దృష్టి పెట్టాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులను ఆయన ఆదేశించారు.

మెదక్ పట్టణం 25వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 9: జిల్లా కేంద్రంలోని 12, 28వ వార్డుల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఇంటింటికెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. మ్యానిఫెస్టో ప్రతులను ప్రజలకు పంపిణీ చేశారు. బీఆర్ఎస్‌కు ఓటేయాలని అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమం పద్మాదేవేందర్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. మెదక్ గడ్డపై మరోసారి గులాబీ జెండాను ఎగురవేయలన్నారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల నగేశ్, నాయకులు గట్టేశ్, రుక్మల్‌చారి, గౌస్, వినయ్, మనోజ్‌యాదవ్ మహిళలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఈవో రాధాకిషన్

కేజీబీవీలో జానపద నృత్య పోటీలు

మెదక్ అర్బన్, నవంబర్9: విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడానికే నృత్య పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. గురువారం పాపులేషన్ ఎడ్యుకేషన్ సెల్ ఎస్సీఆర్టీ ఆదేశానుసారం జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జానపద నృత్య పోటీలు నిర్వహించి విజేతలకు విద్యాధికారి బహుమతులు అందజేశారు. చేగుంట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించగా, కేజీబీవీ అల్లాదుర్గ్ ద్వితీయస్థానం, మెదక్ కేజీబీవీ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 10 తేదీన (నేడు) హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన చేగుంట విద్యార్థులు పాల్గొనన్నుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ అధికారి సుదర్శన్ మూర్తి, మండల విద్యాధికారి నీలకంఠం, కేజీబీవీ ఎస్వో కవిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

కార్యకర్తలను కాపాడుకుంటాం

● ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, నవంబర్9: మండలంలోని చెన్నాయపల్లి గ్రామయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్‌తో పాటు 10 మంది యువకులు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన యువకులకు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని ఇఫ్కోడైరెక్టర్ సూచించారు. కాంగ్రెస్ కోసం పని చేసిన కార్యకర్తలను పట్టించుకోకపోవడంతోనే కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరామని సంజీవ్ తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి విజయం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి బండారు స్వామి, నాయకులు నాగరాజు, సిద్ధిరాములు, రవి, రమేశ్ పాల్గొన్నారు

మెదక్‌లో మళ్లీ ఎగిరేది గులాబీ జెండాయే

అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన బీఆర్ఎస్‌కే మళ్లీ ఓటు వేసి మెదక్ గడ్డపై మూడోసారి గులాబీ జెండాను ఎగరవేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఏకే గంగాధర్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కొర్విపల్లి, అంబాజిపేట, కొర్విపల్లి గిరిజన తండాలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా

● ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు: మెదక్ ఎస్పీ రోహిణిప్రియదర్శిని

మెదక్ అర్బన్, నవంబర్ 9: ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ రోహిణిప్రియదర్శిని గురువారం ఒక ప్రటకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన (అక్టోబర్ 9 నుంచి) నేటి వరకు 2,616 లీటర్ల మద్యం, సుమారు వాటి విలువ రూ.12,2,272లు, ఆధారాలు లేని నగదు రూ.2,091,2,398 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 23 ఎన్నికల ఉల్లంఘన కేసుల నమోదు, 1559 మంది బైండోవర్ చేశామని అన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి రౌడీలు, కేడీలు, సస్పెక్ట్‌లను ట్రబుల్ మాంగర్స్ 1559 మందిని బైండోవర్ చేశామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, ఆధారాలు లేని నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు రూ.50 వేల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు కచ్చితంగా సరియైన ఆధారాలను చూపాలని తెలిపారు. లేకపోతే నగదు, ఇతర వస్తువులు, బంగారం అభరణాలు సీజ్ చేస్తామని సూచించారు.

చట్టం, న్యాయం అందరికీ సమానం

● జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్

మెదక్ అర్బన్, నవంబర్9: చట్టం, న్యాయం అందరికీ సమానంగా అందుబాటులో ఉండాలని జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్ అన్నారు. గురువారం జిల్లా న్యాయస్థాన సముదాయంలో 'లీగల్ సర్వీసెస్ డే' పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జితేందర్ మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ అనేది 4 విభాగాలుగా అమలు చేయబడిందని, పారా లీగల్ వాలంటీర్‌లతో ఉచితంగా న్యాయ సహాయం, సలహాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి రీటాలాల్‌చంద్, స్పెషల్ మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ కల్పన, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ స్వాతి, సిద్దయ్య, మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జెన్నారెడ్డి, న్యాయవాదులు రాజీమున్నిస్సా బేగం, తదితరులు పాల్గొన్నారు.

మెదక్: మాట్లాడుతున్న న్యాయమూర్తి జితేందర్

పట్టుకున్న నగదు అప్పగింత: కలెక్టర్

మెదక్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ): ఫ్లయింగ్ స్క్వాడ్ టీంల ద్వారా పట్టుబడిన నగదు రూ.1,37,88,870 నగదును తిరిగి చెల్లించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9 వరకు రాష్ట్ర సాధారణ ఎన్నికలు 2023 నేపథ్యంలో మెదక్ జిల్లా పరిధిలోని జిల్లా గ్రీవెన్స్ కమిటీ గత నెల 9 నుంచి ఈ నెల 9 వరకు 59 దరఖాస్తులు వచ్చాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంల ద్వారా 50 వేల కంటే ఎక్కువగా డబ్బులు ఉండి పట్టుబడి వచ్చిన దరఖాస్తుల విలువ రూ.1,54,14,890 నగదు, అందులో నుంచి 51 దరఖాస్తులకు సంబంధించిన వ్యక్తులు తగిన ఆధారాలు చూపిన తర్వాత జిల్లా గ్రీవెన్స్ కమిటీ, మెదక్ జిల్లా ద్వారా పరిష్కరించిన తర్వాత సంబంధీకులకు రూ:1,37,88,870 నగదు చెల్లించామని, మిగతా దరఖాస్తులు తగిన ఆధారాలతో వస్తే పరిష్కరించి చెల్లించబడుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్, ఫోన్ నం.9281484100, జిల్లా ఆడిట్ అధికారి జి.రాకేశ్, 9948213828, ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ద్వారా ఎవరికైనా ఏదైనా సమస్య ఉత్పన్నమైతే ఈ నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా 34-మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం, 37-నర్సాపూర్ నియోజకవర్గాల వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్ ఐఆర్ఎస్ కార్యాలయం గతంలో ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఉన్న కార్యాలయాన్ని ఐడీవోసీ అధికారుల గృహ సముదాయం సూట్ నం.1లోకి మార్చామన్నారు. రెండవ పర్యటన గురువారం నుంచి పోలింగ్ పూర్తి అయ్యేవరకు అందుబాటులో ఉంటారని అయన తెలిపారు.

మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

రామాయంపేట రూరల్, నవంబర్9: మెదక్ ఎమ్మెల్యే, మెదక్ బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో గురువారం పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ రామాయంపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ చందర్ నాయక్, రవి నాయక్, పాప శంకర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో కార్యకర్తలకు ప్రాధాన్యత లేదని అందుకే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారికి పద్మాదేవేందర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాట్రియాల, పర్వతాపూర్, కిషన్ తండా సర్పంచులు మైలారం శ్యాములు, బోయిన దయాలక్ష్మీ స్వామి, సుభాశ్‌రాథోడ్ తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 9: ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఓటును ప్రతి పౌరుడు నిజాయితీగా వినియోగించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల నోడల్ ఇన్‌చార్జి అశోక్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనినాస్‌గౌడ్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'స్వీప్' కార్యక్రమంలో భాగంగా గురువారం 'ప్రజాస్వామ్యంలో ఓటర్ పాత్ర'అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి ప్రమిదలను ఉపయోగించాలి

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 9: జిల్లా కేంద్రంలో ప్లాస్టిక్ రహితంగా వాతావరణ కాలుష్యం లేకుండా దీపావళి పండుగను జరుపుకోవాలని మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్ పట్టణ ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం స్వచ్ఛభారత్, మిషన్ అర్బన్ స్వచ్ఛ దివాళి - శుభ దివాళి ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలో పలు ప్రాంతాల్లో మట్టి ప్రమిదలను మెప్మా ఆధ్వర్యంలో ప్రదర్శించారు. క్లీన్ సిటీ గ్రీన్ సిటీ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఫ్రీ పట్టణంగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్, టీపీఎస్ భూపతి ఆర్వో హర్షద్, టీఎంసీ సునీత, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మద్యం సరఫరా చేస్తే కఠిన చర్యలు

మెదక్ అర్బన్, నవంబర్9: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుంచి నేటి (9వ తేదీ) వరకు 303 కేసులు నమోదు చేసి 72 మందిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్ గురువారం ఒక ప్రటకనలో తెలిపారు. మొత్తం పట్టుబడిన ప్రాపర్టీ విలువ రూ.1,82,34,770లు ఉంటుందన్నారు. 419 మందిని బైండోవర్ చేశామన్నారు. అక్రమ అమ్మకాలపై కంట్రోల్ రూమ్‌కి ఫిర్యాదు చేయవచ్చన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 18004252523, జిల్లా ఫోన్ నంబర్ 9441401084 సమాచారం అందించాలని కోరారు.

జువెలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 9: మెదక్ పట్టణ జువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాచపల్లి శ్రీనివాస్‌చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం పట్టణంలో జరిగిన జువెలర్స్ అసోసియేషన్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సయ్యద్ నసీర్‌అహ్మద్, పూన రవి, ప్రధాన కార్యదర్శిగా వనపర్తి సురేశ్, కోశాధికారిగా ఈరంటి రమేశ్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, సయ్యద్ గఫార్ నియాజి, విశ్వనాథం తదితరులను ఎన్నుకున్నారు.

హ్యాట్రిక్ సీఎంగా మళ్లీ కేసీఆరే

రామాయంపేట, నవంబర్ 9: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆఖండ విజయం సాధించి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా రికార్డు సృష్టిస్తారని రామాయంపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో పనిచేసి మళ్లీ ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్‌రెడ్డి గెలిపించాలని పిలుపునిచ్చారు. గురువారం రామాయంపేట పట్టణంలోని మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి కార్యకర్తలతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలు సర్పంచులు మల్లేశం, ఉమా మహేశ్వర్, సిద్ధిరాములు, సురేశ్, సుభాశ్‌నాయక్ ఉన్నారు.